క్లుప్తంగా

నేడు న్యాయ విజ్ఞాన సదస్సు

టెక్కలి: టెక్కలిలో న్యాయ విజ్ఞాన సదస్సును బుధవారం నిర్వహిస్తున్నట్లు కోర్టు సముదాయాల సిబ్బంది మంగళవారం తెలిపారు. కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక శంభానవీధిలోని సీఐటీయూ కార్యాలయంలో ఉదయం 9.30 గంటలకు సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జూనియర్ సివిల్ జడ్జి ఎస్.హెచ్.ఆర్.తేజ చక్రవర్తి మల్ల సదస్సులో పాల్గొంటారన్నారు.

నేడు పలు గ్రామాల్లో కృష్ణదాస్ ప్రచారం

జలుమూరు: మండలంలోని పలు గ్రామాల్లో నరసన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ బుధవారం ఉదయం ఎన్నికల ప్రచారం చేయనున్నారు. ఈ విషయాన్ని ఎంపీపీ వాన గోపి మంగళవారం తెలిపారు. చల్లవానిపేట, రావిపాడు పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ఉంటుందన్నారు.

మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలో విద్యార్థి ప్రతిభ


సాయి నితిన్

సారవకోట: మోడల్ స్కూల్‌లో చేరేందుకు నిర్వహించిన ప్రవేశ పరీక్షలో చీడిపూడి ప్రాథమిక పాఠశాల ఐదో తరగతి విద్యార్థి గుంటముక్కల సాయి నితిన్ ప్రతిభ కనబర్చాడు. మంగళవారం విడుదలైన ఫలితాలలో 92 మార్కులు ప్రథమ స్థానంలో నిలిచాడు. అలాగే ఇదే పాఠశాలకు చెందిన తంగి నిరోష, తంగుడు రష్మిలు 5, 6వ ర్యాంకులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు పాటోజు శ్రీనివాసరావు తెలిపారు. వీరిని ఉపాధ్యాయులు అభినందించారు.

సేవలతోనే గుర్తింపు


ఎస్ఐ శ్రీరంగులు దంపతులకు జ్ఞాపిక అందజేస్తున్న ఎస్పీ రాధిక

శ్రీకాకుళం క్రైమ్ : విధి నిర్వహణలో అందించిన సేవలే గుర్తింపునిస్తాయని ఎస్పీ జి.ఆర్.రాధిక అన్నారు. జిల్లా పోలీస్ శాఖ స్పెషల్ బ్రాంచిలో విధులు నిర్వర్తిస్తూ మంగళవారం ఉద్యోగ విరమణ పొందిన సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.శ్రీరంగులు దంపతులకు జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శ్రీరంగులు 41 ఏళ్ల పాటు అంకితభావంతో సేవలు చేశారన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ప్రేమ్‌కాజల్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలు సీఎం జగన్‌తోనే సాధ్యం


ధర్మాన ప్రసాదరావుతో దళిత సంఘాల నేతలు

శ్రీకాకుళం రూరల్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో సాధ్యమవుతాయని శ్రీకాకుళం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయం వద్ద దళితులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మాన మాట్లాడుతూ దళితవాడలను ప్రత్యేక పంచాయతీలుగా గుర్తిస్తామని సీఎం మేనిఫెస్టోలో ప్రకటించడం గొప్ప విషయమన్నారు. సమావేశంలో పార్టీ నేతలు అంధవరపు సూరిబాబు, మామిడి శ్రీకాంత్, మెంటాడ స్వరూప్, గోరు అనిత, కంఠ వేణు, బలగ ప్రకాష్, విజయభాస్కర్, కోణార్క్ శ్రీను, నాగరాజు, మండవల్లి రవి, బైరి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

జేడీ కిషోర్‌కు సత్కారం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): క్రమశిక్షణకు, నీతి నిజాయితీకి మారుపేరు పశుసంవర్థక శాఖ జేడీ ఎం.కిషోర్ అని అడిషనల్ డైరెక్టర్ వై.సింహాచలం అన్నారు. జేడీ కిషోర్ ఉద్యోగ విరమణ సన్మాన సభ మంగళవారం శ్రీకాకుళంలో ఘనంగా నిర్వహించారు. ఉపసంచాలకులు ఎం.జగన్నాథం, జయరాజు, ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజగోపాల్, కార్యదర్శి చంద్రశేఖర్, వి.ఏ.ఎస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, సెక్రటరీ హరికృష్ణ పాల్గొన్నారు.

‘కూటమి మేనిఫెస్టోను నమ్మవద్దు’

ప్రచార పర్వం


నరసన్నపేట: బసివలసలో ప్రచారం చేస్తున్న కృష్ణచైతన్య

నరసన్నపేట: కూటమి మేనిఫెస్టోను నమ్మవద్దని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని దూకులపాడు, బసివలస, బాలసీమ గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆయనకు గ్రామస్తులు హారతులిస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అధికారం కోసం ఆచరణ సాధ్యం కాని హామీలను మేనిఫెస్టోలో చంద్రబాబు పెట్టారని విమర్శించారు. కూటమి మేనిఫెస్టో పెద్ద బూటకమన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీలను ఎప్పుడూ నెరవేర్చలేదన్నారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉన్న ఆయన పేదలకు మంచి చేసింది లేదని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో ప్రజల మన్ననలు పొందిందన్నారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చామని.. మళ్లీ వాటిని కొనసాగిస్తామని తాజా మేనిఫెస్టోలో సైతం పొందు పరిచారని అన్నారు. చేసేదే చెప్పే జగన్‌కు మేనిఫెస్టో భగవద్గీతతో సమానమన్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. నరసన్నపేటలో వైఎస్సార్‌సీపీ బలంగా ఉందని.. ఇక్కడ ధర్మాన కృష్ణదాస్‌ను ఓడించటం ఎవరి తరమూ కాదని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గాలికి ప్రత్యర్థులు అందరూ ఎగిరి పోతారని అన్నారు. నరసన్నపేట ఎమ్మెల్యేగా ధర్మాన కృష్ణదాస్, శ్రీకాకుళం ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచారంలో సర్పంచ్‌లు


టెక్కలిలో ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు


నరసన్నపేట: పురుషోత్తం నగర్‌కాలనీలో ప్రచారం చేస్తున్న శ్రావణి, గ్రీష్మ తదితరులు


సారవకోట: బుడితిలో చేనేత కార్మికులతో మాట్లాడుతున్న చంద్రయ్య


కోటబొమ్మాళి: వెంకన్నపేట ప్రచారంలో నాయకులు

అల్లు అశిరినాయుడు, ఆరంగి జ్యోత్స్న, ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, నాయకులు పాగోటి గోవిందరావు, ఆరంగి శ్రీను పాల్గొన్నారు.

కృష్ణదాస్‌ను గెలిపించండి

నరసన్నపేట: మే నెల 13 న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి నరసన్నపేట ఎమ్మెల్యేగా ధర్మాన కృష్ణదాస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని దాసన్న కోడళ్లు శ్రావణి, గ్రీష్మలు కోరారు. మేజరు పంచాయతీ నరసన్నపేటలోని పురుషోత్తం నగర్, రాజీవ్‌నగర్ కాలనీల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి చిరునవ్వుతో మహిళలను పలకరించి ఓటును అభ్యర్థించారు. శ్రావణి, గ్రీష్మలు మాట్లాడుతూ.. మరోసారి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపిస్తే సంక్షేమ పథకాలన్నీ సక్రమంగా అందుతాయన్నారు. నరసన్నపేట సర్పంచ్ బూరల్లి శంకర్, పొందర కార్పొరేషన్ చైర్‌పర్సన్ రాజాపు హైమావతి, సుడా చైర్‌పర్సన్ కోరాడ ఆశాలత, జెడ్పీటీసీ సభ్యురాలు చింతు అన్నపూర్ణ, స్థానిక ఎంపీటీసీ సభ్యుడు డేవిడ్, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

మేలు చేసిన ప్రభుత్వాన్ని మరిచిపోవద్దు

సారవకోట: చేనేత కార్మికలకు మేలు చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరిచి పోవద్దని రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ మంచు చంద్రయ్య అన్నారు. మండలంలోని బుడితి గ్రామంలో ఎన్నికల ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత చేనేత కార్మికులకు వచ్చిన గుర్తింపు, ఆర్థికంగా చేకూరిన లబ్ధిని చేనేత కార్మికుల ఇళ్లకు వెళ్లి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్థికంగా వెనుకబడిన చేనేత కార్మికులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదుకున్నారన్నార. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు చేనేత కార్మికుల కోసం ఆలోచించలేదన్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. బుడితి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు జాడ లక్ష్మణరావు, డైరెక్టర్ అప్పల సూర్యనారాయణ, జాడ కార్తీక్ తదితరులున్నారు.

జోరుగా ప్రచారం

కోటబొమ్మాళి: ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పేరాడ తిలక్, దువ్వాడ శ్రీనివాస్‌లను గెలిపించాలని నాయకులు కోరారు. పార్టీ మండల కన్వీనర్ నూక సత్యరాజు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లయ్య తదితరులు ఎలమంచిలి, వెంకన్నపేట గ్రామాల్లో ప్రచారం చేశారు. వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, స్థానిక సర్పంచ్ కవిటి రామరాజు, ఎంపీటీసీ సభ్యుడు హనుమంతు గోవిందరావు, నాయకులు కవిటి నర్సింహమూర్తి, బల్లి కామరాజు, పేడాడ వెంకటరావు, బమ్మిడి గణపతిరావు, మెట్ట సింహాచలం, కాళ్ల సంజీవరావు, పూజారి సత్యం, కోతి చిన్నారావు ఉన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

టెక్కలి: త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా పేరాడ తిలక్, ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్ గెలిపించాలని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు, మేజర్ పంచాయతీ సర్పంచ్ గొండేల సుజాత కోరారు. టెక్కలి మేజర్ పంచాయతీలోని పలు వీధుల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సర్పంచ్ జి.సుజాత, పార్టీ మండల అధ్యక్షుడు కె.అజయ్‌కుమార్, పీఏసీఎస్ చైర్‌పర్సన్ సత్తారు సత్యం, ఏపీఈడబ్ల్యూఐడీసీ డైరెక్టర్ యు.విశ్వనాథం, పట్టణ అధ్యక్షుడు టి.కిరణ్, నాయకులు పి.చంటి, పి.హేమలత, డి.పోలయ్య, ఎన్.సాబతో, గురివినాయుడు, ఎం.శివరావు, ఎన్.సోమేశ్వరరావు, వి.అశోక్, మురళీరెడ్డి, రంగబాబు, ఎన్.గణపతిరావు, చంద్రయ్య, డి.శ్రీను, ఆర్.కృష్ణారావు, వైకుంఠరావు, బి.గోపాలరావు, ఎస్.ఉగాదిరావు, మధు, శ్యామలరావు, బాలకృష్ణ, శంకర్‌తో పాటు పట్టణ వర్తక సంఘం అధ్యక్షుడు వి.గోవిందరాజు ఉన్నారు.

జగన్, చంద్రబాబు మధ్య తేడాను గుర్తించండి


నందిగాం: గొల్లూరులో ప్రచారం చేస్తున్న పేరాడ తిలక్, దువ్వాడ శ్రీనివాస్

- ఎన్నికల ప్రచారంలో పేరాడ తిలక్, దువ్వాడ శ్రీనివాస్

నందిగాం: పేదల మేలు, రాష్ట్ర అభివృద్ధి కోసం సాధ్యమైన హామీలను మేనిఫెస్టోలో పొందుపరిచిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, అధికారంలోకి రావడం కోసం అమలు సాధ్యం కాని హామీలతో బూటకపు మేనిఫెస్టో ప్రకటించిన చంద్రబాబుకు మధ్య ఉన్న తేడాను గుర్తించాలని వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. రానున్న ఎన్నికల్లో మేలు చేస్తారనే వారి పక్షాన నిలవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని కొండలప్రాంతంలో మంగళవారం భారీ ర్యాలీతో ఎన్నికల ప్రచారం చేపట్టారు. పెద్దతామరాపల్లి, గొల్లూరు, చిన్నారి గోకర్లపల్లి, సొంటినూరు, రాంపురం, లక్ష్మీపురం, జయపురం, బెల్లుకొల, బైరిబొడ్డపాడు, సవరనీలాపురం, కందులగూడెం, భర్తుపురం, అన్నాపురం, కల్లాడ, దిమ్మడిజోల, సవర రాంపురం, బెనియాడూరు, కరజాడ, దీనబంధుపురం, తమలాపురం, సవరకొత్తూరు, కైజోల, మదనాపురం, మామిడిపల్లి, జమ్మిపేట, నౌగాం, కర్లపూడి తదితర గ్రామాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబం లబ్ధి పొందిందని గుర్తు చేశారు. విద్య, వైద్యం, వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చిన జగన్‌ని మరోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటే పేదలు, అణగారిన వర్గాలకు మరింత మేలు చేకూరుతోందన్నారు. మూలపేటలో పోర్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టిన జగన్ కృషితో ఈ ప్రాంత నిరుద్యోగులకు రానున్న కొద్ది రోజుల్లో ఉపాధి అవకాశాలు దక్కుతాయన్నారు. టెక్కలి ఎమ్మెల్యేగా ఉన్న అచ్చెన్నాయుడు నియోజకవర్గ ప్రజలు ఇబ్బందులు పడిన వేళ, కరోనా కష్టకాలంలో, నాలుగున్నర సంవత్సరాల్లో ఎక్కడా కనిపించలేదన్నారు. ఎన్నికల వేళ గ్రామాల్లో ఓట్ల కోసం తిరుగుతున్నారని..అలాంటి వ్యక్తిని నమ్మవద్దని కోరారు. ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలకు పోటీ చేస్తున్న తమకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, పార్టీ మండల అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జద్యాడ జయరాం, నాయకులు యర్ర చక్రవర్తి, కింతల ధర్మారావు, మాదిన గోపాలక్రిష్ణ, తమిరె దేవేంద్ర, జీరు లక్ష్మణరావు, కణితి నారాయణమూర్తి, పోలాకి మోహనరావు, చిన్ని జోగారావు, అంబోడి విష్ణు, అట్టాడ శ్రీనివాస్, రేగల కూర్మారావు, నందిగాం శ్యామసుందరరావు, సర్లాన బైరాగి, బుల్లినాయుడు,తమిరె బలరాం, పాము శ్రీరాములు, సైలాడ లావన్న, బొమ్మాళి గున్నయ్య, బారాన బాలక్రిష్ణ, తమిరె రాజు, గోవింద్, కణితి రామచంద్రుడు, పూర్ణాచారి ఉన్నారు.

‘వైఎస్సార్‌సీపీ వెంటే పోలాకి ప్రజలు’

పోలాకి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంటే పోలాకి ప్రజలు ఎప్పుడూ ఉంటారని..వారికి రుణపడి ఉంటామని పార్టీ బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జి, జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. తమ కుటుంబానికి సైతం మండల వాసులు అండగా ఉంటారని చెప్పారు. మండల కేంద్రం పోలాకిలో డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. సంతలక్ష్మీపురం జంక్షన్ నుంచి వెదుళ్లవలస, పోలాకి, గంటపేట, రుంకుపేట, ఇందిరానగర్, నర్సాపురం గ్రామాల్లో పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీగా వెళ్లి ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పేరాడ తిలక్, ధర్మాన కృష్ణదాస్‌లను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కరిమి రామక్రిష్ణ, పాలబోయిన రామారావుతోపాటు పలు కుటుంబాలకు చెందిన టీడీపీ కార్యకర్తలకు వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. డీసీసీబీ చైర్మన్ రాజేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు దొంగలు అంతా ఒక్కటయ్యారని.. ఈ సమయంలో జగన్‌కు అండగా నిలిచేందుకు ప్రజలంతా ఒక్కటవ్వాలని పిలుపునిచ్చారు. మండలపరిషత్ సలహాదారు ముద్దాడ భైరాగినాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు కణితి కృష్ణారావు, యువజన విభాగం అధ్యక్షుడు రెంటికోట త్రినాథరావు, సర్పంచ్ మజ్జి రమణమ్మ, ఎంపీటీసీ సభ్యులు కరిమి ఉమ, తూలుగు అశోక్‌కుమార్, నాయకులు బూసరమణ, కణితి సత్తిబాబు, డోల సాయికుమార్, వై.వి.రమణ ఉన్నారు.


పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న కృష్ణచైతన్య, కరిమి రాజేశ్వరరావు

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించారని ఫిర్యాదు

కోటబొమ్మాళి: మేజర్ పంచాయతీ కోటబొమ్మాళిలోని వీధుల్లో మూడు రోజులుగా టీడీపీ నాయకులు ట్యాంకుల ద్వారా మంచినీటిని సరఫరా చేస్తూ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని, వారిపై తగు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కాళ్ల సంజీవరావు, ఎంపీటీసీ సభ్యుడు కె.శ్రీనివాసరెడ్డి కోరారు. ఈ మేరకు ఎంపీడీవో, మండల ఎన్నికల అధికారి ఎచ్చెర్ల పద్మజకు మంగళవారం ఫిర్యాదు చేశారు. టీడీపీ నాయకుడు తంగుడు కృష్ణస్వామితో పాటు మరికొందరు నాయకులు ఏప్రిల్ 27, 28, 29 తేదీల్లో ఓటర్లను ప్రలోభపెట్టే విధంగా నీటి సరఫరా చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గత ఐదేళ్లలో ప్రజలకు మేలుచేయని ఆ నాయకులు ఇప్పుడు ఓట్ల కోసం అడ్డదారులు తొక్కుతున్నారన్నారు.


ఎన్నికల అధికారి పద్మజకు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

వలంటీర్లను టీడీపీలో ఎలా చేర్చుకుంటారు?


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

- అచ్చెన్నను ప్రశ్నించిన వైఎస్సార్‌సీపీ నాయకులు

కోటబొమ్మాళి: ఇప్పటి వరకూ వలంటీర్లను దొంగలు, హంతకులని నిందిస్తూ వారిపై విమర్శలు గుప్పించిన టీడీపీ నాయకుడు అచ్చెన్నాయుడు వారిని ఇప్పుడు ఆ పార్టీలో ఎలా చేర్చుకున్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రశ్నించారు. నిమ్మాడకు చెందిన కొంతమంది వలంటీర్లను అచ్చెన్నాయుడు టీడీపీలో చేర్చుకున్నారు. ఈ నేపథ్యంలో వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నూక సత్యరాజు, మండల ప్రత్యేక ఆహ్వానితులు రోణంకి మల్లయ్య, మండల విప్ బొడ్డు అప్పన్నతో పాటు పలువురు నాయకులు కోటబొమ్మాళిలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మంగళవారం మాట్లాడారు. ఓటమి భయంతోనే వలంటీర్లను అచ్చెన్నాయుడు టీడీపీలో చేర్చుకున్నారని దుయ్యబట్టారు. ఓ వైపు వలంటీర్ల వ్యవస్థను తొలగిస్తామంటూనే మరో వైపు వారికి జీతం పెంచుతామనడం, మరో వైపు వారిని పార్టీలో చేర్చుకోవడం చూస్తే అచ్చెన్నకు, టీడీపీ నాయకులకు మతిభ్రమించిందనే విషయం అర్థమవుతోందని అన్నారు. టీడీపీ నాయకులను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. నాయకులు పేడాడ వెంకటరావు, కవిటి రామాజు, మెట్ట సింహాచలం, నేతింటి సింహాచలం, మెట్టు వాసు, బగాది దివాకర్, పూజారి సత్యం, కోతి చిన్నారావు, కాళ్ల గణపతి ఉన్నారు.



క్లుప్తంగా

చిరుకానుక.. చిద్విలాసం



పలాస మండలం రెంటికోటలో సోమవారం రాత్రి వరకు జరిగిన ఎన్నికల ప్రచారంలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు గ్రామానికి చెందిన పారిగ భైరవ అనే అభిమాని పెన్సిల్‌తో వేసిన చిత్రపటాన్ని కానుకగా అందించారు. దీంతో మంత్రి సీదిరి ఆనందం వ్యక్తం చేస్తూ, అతడి ప్రతిభను అభినందించారు.

– కాశీబుగ్గ

'హక్కుల కోసం సంఘటితంగా పోరాడాలి'



మేడే కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

పలాస: కార్మిక హక్కుల కోసం సంఘటితంగా పోరాటాలు చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కన్వీనర్ జుత్తు వీరాస్వామి పిలుపునిచ్చారు. మేడే పురస్కరించుకొని పలాస మండలం నీలావతి గ్రామంలో మేడే కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని గ్రామాల్లో మేడే దినాన్ని స్ఫూర్తిగా తీసుకొని బలమైన కార్మిక ఉద్యమాలను నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో రామారావు, ఉమాపతి, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా సీదిరి శ్రీదేవి ప్రచారం



మంత్రి సతీమణి శ్రీదేవికి స్వాగతం పలుకుతున్న మహిళలు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 5వ వార్డు పరిధిలో మంత్రి సీదిరి అప్పలరాజు సతీమణి శ్రీదేవి మంగళవారం ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. శ్రీదేవికి తాళ్లభద్ర, నీలావురం గ్రామాలకు చెందిన ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఆమె వెంట నడిచి జైకొట్టి ఆటపాటలతో ఉల్లాసంగా ప్రచారం సాగించారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పూజలు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి కాశీబుగ్గ ఎల్‌సీ గేటు వద్ద ఇటీవల పునః ప్రతిష్ఠ చేసిన గోవిందామా సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో మొట్టమొదటి పూజా కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. స్వర్ణకార సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భజన కార్యక్రమాన్ని విశ్వబ్రాహ్మణులతో జరిపించారు. భజన కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు కొత్తపల్లి చిన్నాచారి, ఆలయ కమిటీ అధ్యక్షుడు పొట్నూరు కన్నాచారి, అండలూరి కోటీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'సెలవులు సద్వినియోగం చేసుకోవాలి'



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

సోంపేట: విద్యార్థులు వేసవి సెలవులను వివిధ అంశాల్లో నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి సద్వినియోగం చేసుకోవాలని వియ్ ఫర్ యూ సంస్థ ప్రతినిధులు సూచించారు. వియ్ ఫర్ యూ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన గుడ్ హ్యాండ్ రైటింగ్ శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు నిర్వహించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా శిక్షకులు టి.జానికిరామ్ మాట్లాడుతూ మంచి చేతిరాతతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని తెలియజేశారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలు ప్రతిరోజూ అభ్యాసం చేస్తే చేతరాత నైపుణ్యం మెరుగుపడుతుందన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేశాం.. ఆశీర్వదించండి



మంత్రి సీదిరి, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌లకు తిలకం దిద్ది స్వాగతం పలుకుతున్న మహిళలు

గత ఐదేళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో నియోజకవర్గంలో విస్తృతంగా అభివృద్ధి చేశామని, రానున్న ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని మంత్రి సీదిరి అప్పలరాజు కోరారు. ఈ మేరకు వజ్రపుకొత్తూరు మండలంలోని పూండి– గోవిందపురం, ఉద్దానం గోపినాథపురం, కంబాలరాయుడుపేట, పీఎంపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం మంగళవారం నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. – వజ్రపుకొత్తూరు



యూజీపురంలో మంత్రికి గజమాలతో స్వాగతం పలుకుతున్న సర్పంచ్ కర్ని శ్రీను, పార్టీ శ్రేణులు



ఉద్దానం గోపినాథపురంలో మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

'జనం మెచ్చే పాలన జగనన్నతోనే సాధ్యం'



సంక్షేమ పథకాలను వివరిస్తున్న పిరియా విజయ

ఇచ్ఛాపురం: రాష్ట్రంలో జనం మెచ్చే పాలన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ అన్నారు. పురపాలక సంఘం పరిధిలో మంగళవారం సాయంత్రం రత్తకన్నలోని 18, 19, 20 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు హారతులిస్తూ జన నీరాజనం పలికారు. ఇంటింటికీ వెళ్లి గత ఐదేళ్లలో జరిగిన మంచిని ఆమె వివరించారు. జగనన్న పరిపాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎటువంటి లంచాలకు తావులేకుండా, పారదర్శకంగా అందాయన్నారు. టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు చేసిన ఆగడాల గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రజారంజక పాలన కావాలంటే రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లువేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, జేసీఎస్ అధ్యక్షుడు సాలిన ఢిల్లి, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్రయాదవ్, వార్డు కౌన్సిలర్లు తాడి ఆదిరెడ్డి, చిడిపోతు జగన్నాయకులు, బొబ్బిలి భూదేవి, సుగ్గ ప్రేమ్‌కుమార్, పల్లంటి మధుమూర్తి, బి.జగన్, నీలాపు లక్ష్మి, పార్టీ నేతలు పిలక సంతు, విజయ్‌భాస్కర్‌రెడ్డి, రాంజీ, కృష్ణారావు పాత్రో, జయరాం, కాళ్ల సత్యం, గిన్ని సీతయ్య, టి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మందసలో ఎన్నికల ప్రచారం

కాశీబుగ్గ: పలాస నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, మంత్రి సీదిరి అప్పలరాజు మందస మండలంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు ఆయన క్యాంప్ కార్యాలయం నుంచి మంగళవారం ఒక ప్రకటన విడుదలైంది. ఉదయం 9 గంటలకు మకరజోల గ్రామం, 9.30 గంటలకు అల్లిమెరక, 10 గంటలకు గుడ్డిభద్ర, 10.30 గంటలకు చిన్న సువర్ణపురం, ఉదయం 11 గంటలకు నాతుపురం బొడ్లూరు, 11.30 గంటలకు సువర్ణపురం, మధ్యాహ్నం 12.30 గంటలకు పూజానగర్, 3 గంటలకు చిన్నకేసుపురం, 3.30 గంటలకు చిన్ననారాయణపురం, సాయంత్రం 4 గంటలకు నారాయణపురం, 4.30 గంటలకు మల్లెనవానిపేట, 5 గంటలకు పెద్ద కేసుపురం, • 5.30 గంటలకు జగన్నాథపురం, 6 గంటలకు శ్రీరామ్‌నగర్, 6.30 గంటలకు తిమ్మల బిడిమి, 7 గంటలకు బిడిమి, రాత్రి 8 గంటలకు టీ.గంగువాడ, రాత్రి 8.30 గంటలకు ఎం.గంగువాడ, • రాత్రి 9 గంటలకు రాంపురం గ్రామాల్లో ప్రచారం చేపట్టనున్నట్లు వెల్లడించారు.

వైఎస్సార్‌సీపీ హయాంలోనే మత్స్యకారులకు మేలు

• ఏపీ మత్స్యకారుల సంఘ నాయకుడు డాక్టర్ శ్రీనివాసరావు



మాట్లాడుతున్న డాక్టర్ శ్రీనివాసరావు

కాశీబుగ్గ: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే మత్స్యకారులకు మేలు జరిగిందని ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల సంఘ నాయకుడు డాక్టర్ మూలి శ్రీనివాసరావు అన్నారు. పలాసలోని మంత్రి సీదిరి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత టీడీపీ హయాంలో మత్స్యకారులను స్వలాభాల కోసమే వినియోగించుకున్నారు తప్ప రాజ్యాధికారం ఇవ్వలేదన్నారు. బీజేపీ, జనసేన, టీడీపీలు మత్స్యకారులను మోసం చేశాయని ధ్వజమెత్తారు. పలాస మత్స్యకారుడైన డాక్టర్ సీదిరి అప్పలరాజు ఎమ్మెల్యే, మంత్రి అయిన అనంతరం పలాస చరిత్రలో మిగిలిపోయే విధంగా అభివృద్ధి చేశారని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో అప్పలరాజు గెలుపు తథ్యమని దీమా వ్యక్తం చేశారు. ఎన్నికల అనంతరం శిరీష పలాసలో ఉంటారో లేదో తెలియదని ఎద్దేవా చేశారు. జనసేన కార్యకర్తల కష్టాన్ని పవన్ కల్యాణ్ టీడీపీకి తాకట్టు పెట్టారని, ఇకనైనా వారు మేల్కోవాలని హితవు పలికారు. విశాఖపట్నంలో బోట్లు కాలిపోతే వెంటనే పరిహారం అందజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపు అభివృద్ధికి పిలుపు



ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్ తదితరులు

• మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్

కవిటి: వైఎస్సార్‌సీపీ గెలుపు అభివృద్ధికి పిలుపు వంటిదని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. మండలంలోని కె.కొత్తూరులో ఎన్నికల ప్రచారం మంగళవారం నిర్వహించారు. నవరత్నాలు ప్లస్ మ్యానిఫెస్టోను పార్టీ నేతలు ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించారు. గడచిన ఐదేళ్ల కాలంలో సీఎం వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యేగా పిరియా విజయను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, జేసీఎస్ మండల కన్వీనర్ జల్లు యుగంధర్, వైస్ ఎంపీపీ పి.నేతాజీ, బెందాళం జయప్రకాష్, పి.నీలాచలం, పి.జయరావు, పి.శేఖర్, పినింటి శ్రీనివాస్, బి.రమణమూర్తి, కర్రి పొట్టెయ్య, నర్తు అశోక్, మామిడి తులసయ్య, బెందాళం రమేష్, పినింటి మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో కార్డన్ సెర్చ్




పట్టుబడిన ద్విచక్ర వాహనాలతో పోలీసు సిబ్బంది



రికార్డులు పరిశీలిస్తున్న ఎస్‌ఐ సత్యనారాయణ

ఇచ్ఛాపురం: మే 13న జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధి బెల్లుపడ కాలనీలో మంగళవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. దీనిలో భాగంగా ఇంటింటికీ వెళ్లి పాత, కొత్త నేరస్తులు గురించి ఆరా తీశారు. ఈ క్రమంలో ఎటువంటి పత్రాలు లేకుండా ఉన్న 12 వాహనాలను గుర్తించారు. వీటిని పట్టణ పోలీస్‌స్టేషన్‌కి తరలించారు. కార్యక్రమంలో పట్టణ ఎస్‌ఐ వి.సత్యనారాయణ, రూరల్ ఎస్‌ఐ ఎన్.లక్ష్మణ్‌రావు, కవిటి ఎస్‌ఐ రాము తదితరులు పాల్గొన్నారు.

సజావుగా మున్సిపల్ సమావేశం



మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం మంగళవారం సజావుగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికల నేపథ్యంలో సమావేశం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో అజెండా లేకుండా జరిగిందని, ప్రజలకు అత్యవసరమైన సమస్యలు, తాగునీరు వంటివి అధికారుల పర్యవేక్షణలో అందుతున్నాయని పేర్కొన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ బోర కృష్ణారావు, కౌన్సిలర్లు బెల్లాల శ్రీనివాసరావు, కర్రి మాధవరావు, గుజ్జు జోగారావు, శర్వాణ గీత, దువ్వాడ శ్రీకాంత్, దున్న నిర్మల, పిచ్చుకల అజయ్, అంబటి మాధురి, తంగుడు ఆశలత తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఖాతాలకే పింఛన్లు

కంచిలి: మే నెలకు సంబంధించిన సామాజిక పింఛన్లు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోనే జమ చేయబడుతాయని ఎంపీడీవో వి.నీరజ తెలిపారు. ఈ విషయమై ఆమె మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. 75 శాతం పింఛన్లు ఎన్‌పీసీఐ లింక్ చేయబడిన లబ్ధిదారుల ఖాతాలకు జమ చేయబడుతాయన్నారు. మిగిలిన వృద్ధులకు, దివ్యాంగులకు, బ్యాంకు ఖాతాలేని వారికి ఇంటింటికీ సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియ మే 1 నుంచి 5వ తేదీ వరకు కొనసాగుతుందని వెల్లడించారు.

☛ పక్కాగా పింఛన్ల పంపిణీ

కవిటి: రాష్ట్ర ప్రభుత్వ సామాజిక పింఛన్లను పక్కాగా లబ్ధిదారులకు అందజేయాలని ఎంపీడీవో కె.శ్రీనివాసరెడ్డి సూచించారు. మంగళవారం తన కార్యాలయంలో ఈవోపీఆర్డీ శివాజీపాణిగ్రాహి, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. తాజా ఆదేశాల ప్రకారంగా 9,280 మంది లబ్ధిదారులకు ప్రత్యక్ష నగదు బదిలీ(డీబీటీ) విధానంలో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు పెన్షన్ అందించనున్నామన్నారు. అదేక్రమంలో వివిధ కారణాల వల్ల మండల వ్యాప్తంగా 23 పంచాయతీల్లో 2,398 మంది లబ్ధిదారులకు ఇంటికే వెళ్లి నేరుగా పింఛన్ అందిచనున్నట్లు పేర్కొన్నారు. ఈ వివరాలను లబ్ధిదారులకు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

కవిటి: మండలంలోని రాజపురం నుంచి కవిటిలో కొత్తగా నిర్మించిన ఉప విద్యుత్ కేంద్రంకు విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని డీఈఈ ఎ.ప్రసాద్ తెలియజేశారు. దీనివలన కవిటి టౌన్, రాజపురం, భైరిపురం, డీజీపుట్టుగా, నెలవంక, కపాసుకుద్ది పంచాయతీల పరిధి గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు గమనించాలని కోరారు.

సీఎం జగన్ పాలనలో రాష్ట్రం సుభిక్షం



దివ్యాంగుడితో మాట్లాడుతున్న విజయ

• వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ

కంచిలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని ఇచ్ఛాపురం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ అన్నారు. మండలంలోని మఠంసరియాపల్లి పంచాయతీ గ్రామాల్లో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ఇంటింటా ప్రచారాన్ని మంగళవారం చేపట్టారు. దీనిలో భాగంగా వచ్చే ఐదేళ్లలో మరింత మంచి చేసేందుకు ప్రకటించిన కొత్త మ్యానిఫెస్టో పథకాలను వివరించారు. అదేవిధంగా సంబంధిత కరపత్రాలను పంపిణీ చేశారు. మే 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లను ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా పేరాడ తిలక్‌కు ఓట్లేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, సర్పంచ్ కొణపల సురేష్, ఎంపీటీసీ సభ్యుడు బుడ్డెపు విశ్వనాథం, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, లడ్డుకేశవపాత్రో, కొల్లి ఈశ్వరరావు, దుర్గాసి ధర్మారావు, డొక్కరి బలరాం, గొనప సీతారాం తదితరులు పాల్గొన్నారు.

'హామీలు నెరవేర్చిన ప్రభుత్వాన్ని ఆదరించండి'



పలాసపురంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న జెడ్పీటీసీ యశోద తదితరులు



పాలవలసలో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

సోంపేట: రాష్ట్రంలో 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని జెడ్పీటీసీ తడక యశోద కోరారు. మండలంలోని పలాసపురం పంచాయతీ, పాలవలస పంచాయతీల పరిధిలో ఎన్నికల ప్రచారాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ తడక యశోద, పలాసపురం సర్పంచ్ తడక జోగారావు మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో 600 హామీలు ఇచ్చి చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేశాడని గుర్తు చేశారు. మరోసారి అతని అబద్ధాలను నమ్మవద్దని సూచించారు. పేదలకు మేలు చేసే పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లువేసి ఎమ్మెల్యేగా పిరియా విజయను, ఎంపీగా పేరాడ తిలక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పోలాకి వెంకటరమణ, పిరియా కృష్ణారావు, కొట్నీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

'సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు'



ఎం.తోటూరులో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఇచ్ఛాపురం రూరల్: వైఎస్సార్‌సీపీకి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు వంటివని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండపల్లి పంచాయతీ భవానీపురం, ఎం.తోటూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం మంగళవారం నిర్వహించారు. ఐదేళ్ల పాలనలో 99 శాతం హామీలను అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న పిరియా విజయ, పేరాడ తిలక్‌లను ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాతిర్ల రాజశేఖరరెడ్డి, సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్రయాదవ్, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, సర్పంచ్‌లు పిట్ట శశిరేఖ, కారంగి త్రినాథ్, ఎంపీటీసీ పిట్ట హేమలత, పిట్ట మామయ్యరెడ్డి, కాళ్ల నారాయణ, కాళ్ల దాశరథి, ఆశి పురుషోత్తమరెడ్డి, బతకల మోహన్‌దాస్, పూర్ణచంద్ర రౌళో, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 3న సర్వసభ్య సమావేశం

వజ్రపుకొత్తూరు రూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 3వ తేదీన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో డిక్కల తిరులమరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం 10.30 గంటలకు నిర్వహించనున్న సమావేశంలో అధికారులు, గౌరవ సభ్యులు పాల్గొనాలని కోరారు.

వ్యాస రచన పోటీలు

సోంపేట: మండలంలోని బారువ శాఖా గ్రంథాలయంలో శ్రీశ్రీ జయంతి సందర్భంగా 10వ తరగతి విద్యార్థులకు వ్యాస రచన పోటీలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు విద్యార్థులకు తెలుగు కవులు, భాష ప్రాముఖ్యతను వివరించారు. వ్యాస రచన పోటీల్లో 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ కనబర్చినవారికి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో కె.వెంకటరావు, జి.రఘు, పి.భాస్కర్, కె.సంతు తదితరులు పాల్గొన్నారు.

• నెలవంకలో పల్లెనిద్ర



నెలవంకలో నిద్రిస్తున్న పిరియా విజయ

కవిటి: మండలంలోని నెలవంక గ్రామంలో ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ మంగళవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. గ్రామానికి వచ్చిన ఆమెకు ప్రజలు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం స్థానికంగా వీధుల్లో పర్యటించి ఐదేళ్లపాటు సీఎం జగన్ పరిపాలన, ప్రభుత్వ పథకాలపై స్థానికుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం కార్యకర్త ఇంట్లో భోజనం చేశారు. ఆ తర్వాత పడుకోవడానికి ముందు పలువురు మహిళలతో ముచ్చటించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, స్థానిక సర్పంచ్ దుర్గాశి గౌతమిరెడ్డి, కృష్ణబిసాయి తదితరులు పాల్గొన్నారు.



స్థానిక మహిళలతో మాటామంతి